
# ప్రేమకు ఉరిశిక్ష!

★



* రచన: శ్రీ ఎం. శ్రీనివాస్ *

సూర్యుడు పడమర కౌగిళ్ళకు చేరుకుంటూన్న వేళ! పక్షులు గూటిలోకి చేరుకునే వేళ! వాతావరణం పిండారిబోసినట్టు వుంది! ప్రకృతి సింధూర రూపం దాల్చి తీపి కళలు కంటుంది. చల్లని పిల్లగాలులు చెట్టు, చేమలతో సయ్యాటలాడుతుంది. సందివేళ గోరువంకలు సరసమాడు కుంటున్నాయి. ఇన్ని రకాల అలజడులతో పకృతి మరింత అందంతో వెలిగిపోతుంది. వీటి అన్యోన్యత చూసి భూదేవి నవ్వుకుంటుంది.

మసకచీకటి పల్చగా అలుముకోవడంతో వీధిలైట్లు రాజ్యమేలుతున్నాయి.

ఆ సమయంలో...

గౌర్నమెంటు నిర్మించిన కంఖరరోడ్డుమీదనుండి నడుచు కుంటువస్తున్నాడు గంగులు. భుజంమీద పంచను సవరించు కుంటు యింటిదారిన నడుస్తున్నాడు.

అతని అడుగులలో ఎన్నో నిట్టూర్పులు, చూపులలో చేతికందని ఆశలు! పైసా దొరకని ప్రపంచంలో అతని ఆశలు, ఆశగానే మిగిలాయి. ప్రతిక్షణం కళలుకనే అతని కనులు అప్పుడే కాంతిని కోల్పోయి గాజు కనులుగా మిగిలాయి...

ఏమో! విధిరాత ఎలా వుందో?

గంగులు వయస్సు పాతికదాకా వుంటుంది. అస్తవ్యస్థంగా పడివున్న అతని జుట్టు, అక్కడక్కడా చినిగిన చొక్కా, అయినా అందంగానే వున్నాడు. అతని బట్టలు చూస్తుంటే అతని జీవితం అర్థం అవుతుంది. పొద్దంతా కూలిపనిచేసి, వారిచ్చిన నాలుగు డబ్బులను జేబులో వేసుకుంటు, ఒంటికి పట్టిన చమటను తుడుతుకుంటు ఇంటిదారిన వస్తున్నాడు.

జీవితం రంగుల హరివిల్లుగా మారితే ఎంత బాగుండు! ఎగిసి పడుతున్న ఆశల కెరటానికి ఏ ఆటంకు లేకుంటే ఎంత బాగుండు! అవును...మనిషి కోరుకున్న కళలన్ని నిజమైతే యిక తోటి మనిషితో, పైన దేవుడితో ఏం పని వుంటుంది. అందుకే సృష్టి, విధి అనే దూతను పుట్టించి మనిషికి కాపలా వుంచాడు. విధి ఆడించినట్టు మనిషి నడవాలే తప్పా! ఆశపడవద్దు! కలలు కనవద్దు! జీవితం గురించి ఆలోచిస్తూ నడుస్తున్నాడు గంగులు.

అతని ఆలోచనలను భంగంచేస్తూ ఎటునుండో ఎవరో మూలుగుచున్న చప్పుడు వినిపిస్తోంది.

గంగులు తాను నడుస్తూన్న రోడ్డుచుట్టు చూసాడు.

రోడ్డుప్రక్క వీధిలైటు క్రింద ఒక ఆకారం పడుకొని వుంది. ఆ ఆకారం దగ్గరినుండి వస్తూంది మూలుగు.

ఆడ మగ అన్నది పూర్తిగా తెలియలేదు. గంగులు అనుమానంతో ఆ ఆకారం దగ్గరిగా వచ్చాడు.

అమ్మాయి...గంగులు గుండెల్లో స్పందన!

దగ్గరలో కనిపించినంతవరకు చుట్టి చూసాడు, ఎవరూ

కనిపించలేదు. ఆమె ఎవరో? ఎందుకు పడిపోయిందో! అర్థంకాలేదు గంగులుకు. ఆమెను కదిపిచూసాడు. లాభం లేకపోయింది. ఆమె అలాగే మూలుగుతుంది. ఇక గత్యం తరంలేక ఆమెను భుజంమీద వేసుకొని ఊరి చివరిగావున్న తన గుడిసెకు తీసుకొచ్చాడు. భుజంమీదనుండి దింపి, ఈతకమ్మతో అల్లిన చాపమీద పడుకోబెట్టాడు. మూలగా వున్న గుడ్డిదీపంతీసి వెలిగించాడు. ఆ దీపం వెలుతురు గుడిసె నిండుగా అలుముకుంది.

అప్పుడు చూసాడు గంగులు ఆమె పూర్తి అందాన్ని. చిరిగిపోయిన గుడ్డలతో వున్నా కాస్తా అందాన్ని దాచుకోవాలని ప్రయత్నంచేసి విసిగిపోయింది. యవ్వనంతో నిండు కుండలా తొనికిసలాడుతుంది. బ్రహ్మదేవుడు ఏ మైకంలో వుండి ఈ అందాన్ని సృష్టించాడో!

బిగువైన చాతి వొంపులను పూర్తిగా దాచలేకపోతుంది రవిక. ఆ వెండి కొండలకు ఏ మంచుతెర అడ్డుగా లేదు. కనులలో కాంతివున్నా! ఈ దేశదరిద్రునికి కలాహీనమై పోయాయి. ఆకలి తీరక కాబోలు పొక్క ఎండిపోయింది. వొంపులు తిరిగిన ఆ నడుము ఎల్లోరా గుహలోని శిల్పాలను చాటిచెపుతుంది. ఆమెకు బ్రహ్మ అందాన్ని ఇచ్చాడు. కాని అదృష్టాన్ని యివ్వలేదు.

గంగులుకు ఏంచెయ్యాలో తోచడంలేదు. కుండలోని నీటిని తీసుకొచ్చి ముఖంమీద చల్లాడు. ఆ చల్లని నీటి తాకిడికి ఆమెలో చలనం కలగసాగింది. ఆమె తలను తన తొడమీద ఆన్చుకొని నోటికి నీళ్ళు అందించాడు. పేగులకు కొంచెం ఆదారం దొరకడంతో ఆమె పూర్తిగా తెలివిలోకి వచ్చింది.

తిండిలేక నీరసించి పడిపోయిందని ఊహించాడు గంగులు.

ఈ లోకంలో పడ్డా ఆమె ముఖంలో భయంకాని, పరపురుషుడి దగ్గిర వున్నాననే జంకుగాని, ఆమెలో ఎలాంటి





మీరు...

బనియన్లు, జెట్టీలను
కొనేటప్పుడు

టెక్స్ టాం...

గుర్తును గమనించి
కొనండి.

ఎందుకనగా...
అది చిరకాల మన్నికకు
అందానికి ప్రసిద్ధి చెందినది.

టామ్ టెక్స్ నిట్టర్స్
తిరుపూరు - 638 602.

అలజడి లేదు.

చూస్తూంటే ఆమెకు ఎవరూ లేని దానిలా వుంది. గంగులు మనస్సులో చిన్న ఆశ! విధి ఎంత విచిత్రమైంది! ఆ ఆశ కలగడం గొప్పకాకపోయినా అతని జీవితం ఆ ఆశతో ఏ మలుపు తిరుగుతుందో అతనికి తెలియదు. తెలిసి వుంటే అతని ఆలోచనలు ఎలా వుండునో!

* * *

హృదయం కలవరపెడుతుంటే అతనిలోని అను వమవు దేనికోసమో ఆరాటపడుతుంది. అది తప్పని అత నికి అనిపించడంలేదు. ఈ సృష్టిలో తాను ఒక మనిషి కనుక అతను ఆశపడుతున్నాడు. అది పొరపాటు కాదు! వయస్సు ఆరాటం! అతను ఆమెను ప్రేమిస్తున్నాడు. అది శరీరాన్ని ఆశించికాదు! మానసికంగా గోళ పెడుతున్న సంఘర్షణ!

గంగులు ఒక నిర్ణయానికి వచ్చినవాడిలా ఆమెను పలక రించాడు.

నీ పేరు అంటూ అడిగాడు.

వసంత! అంటు ఆమె పేరు చెప్పింది. కాని అలా చెప్పడంలో ఏ తడబాటు లేదు.

నీ కెవరూ లేరా? అనుమానం తీర్చుకొనడానికి అడి గాడు గంగులు.

ఎవరూ లేరు! నేలను చూస్తూ జవాబిచ్చింది.

గంగులు తృప్తిగా ఊపిరి పీల్చుకున్నాడు, తన కోరి కకు ఏ అడ్డంకులు లేకపోయినందుకు.


ఇక్కడ వుండడానికి నీకేమైనా అభ్యంతరమా? మళ్ళీ అడిగాడు గంగులు.

ఏ అభ్యంతరము లేదు అన్నట్టు తలవూపింది.


సరే నీ యిష్టం! ఇక్కడ వుండటానికి నా కెలాంటి అభ్యంతరమూ లేదు. ఉన్న కొన్ని మెతుకులు యిద్దరం కలిసి తిందాం. అంటూ ప్రొద్దున వండిపెట్టిన అన్నం వుంచే వసంతకి పెట్టాడు.

అప్పుడు వసంతకి తెలియదు ఈ అన్నంపెట్టిన చేతులే ఆమె కథకు ముగింపు గీతం రాస్తుందని!

వసంత అతని కళ్ళలోకి సూటిగా చూసింది. అతని కళ్ళలో ఆప్యాయత, అమాయకత్వం తప్ప ఎలాంటి అప




UNIVERSAL



Laundromat, Reversible type Electrical Washing Machine, All Stainless Steel Construction, Various models to suit your budget

Phone: 26035

EMPIRE INDUSTRIES

No. 5, Corporation Shopping Complex
JAIL ROAD COIMBATORE-641 018.

శృతి కనిపించలేదు.

అతను అందించిన అన్నం గిన్నెను తీసుకొని మూగ భాషలో గంగులుకు కృతజ్ఞతలు తెలిపింది.

బ్రహ్మ ఈ కథ మరో మలుపు తిప్పాడు.

* * *

అలా కొన్ని రోజులు గడిచాయి.

కోకిలకు ఎంత ఆశ! కొత్త వసంతం రావాలని! ఎన్నో తియ్యని పాటలతో పకృతి గుండెల్లో చోటు సంపాదించాలని. ఆ గుండెల్లో గూడు కట్టుకోవాలని ఎంత ఆరాటం కోకిలకు. కోకిలకు అది పిచ్చి ఆలోచనే అయినా చివరికి సంవత్సరానికి ఒక్కసారి కోకిల కోరిక నెరవేరుతుంది.

గుప్తంగా దాచుకున్న రాగాలన్ని ఆలాపిస్తుంది.

గంగులుకు...కోకిలకు తేడా ఏమిటి? రోజురోజుకు వసంతమీద ప్రేమ హిమాలయ శిఖరాల ఎత్తు పెరగ సాగింది. తన ప్రేమ వసంతకు చెప్పాలని ఆరాటపడు తున్నాడు. కాని అభిమానం అడ్డుతగిలి నిజం చెప్పలేక పోతున్నాడు.

సంవత్సరంలో ఒక్కసారి వసంతం వస్తుంది. ఆ వచ్చిన ఒక్కసారి సృష్టి పులకరిస్తుంది. ఆవడంత ఆనందంతో పొంగిపోతుంది, కొత్త చిగుళ్ళు, తొలిమొగ్గల బిడియాలు, కొమ్మకొమ్మకు విడిపోని బంధాలు, కుందేళ్ళ చిలిపి గంతులు, నెమళ్ళ నృత్యనయనాలు, పక్షులు కిలకిలా రాగాలతో ఎంతో అందంగా వుంటుంది పకృతి.

వసంత వచ్చిననుండి గంగులు గుండెల్లో చిగురు లేత ఆశలు ఎన్నో చిగురించాయి. ప్రేమ భావాలు అతని అంతరంగంనుండి చెదిరిపోకుండా అల్లుకపోయాయి. అనురాగంతో మౌనంగా వసంతాన్ని ఆరాధిస్తున్నాడు. మూగ ప్రేమతో మనస్సులో విడిపోని ముడి వేసుకున్నాడు. గంగులు ఎటుచూసిన వసంత కనిపిస్తుంది. ఏ కోణంనుండి చూసినా వసంత కళ్ళముందు ప్రతిక్షణం దీపంలా వెలుగుతోంది!

గంగులు ఆశ ఎన్నడు తీరునో!

గంగులు రోజుటిలా కూలిపనికి వెళ్ళడు.

గంగులు ఆలోచనలు ఇలా వుంటే...వసంత ఆలోచనలు మరోలా వున్నాయి.

వసంతానికి యింట్లో ఒంటరిగా కూర్చుంటే ఏంతోచడంలేదు. ఆమె మనస్సులో ఒకే ఒక్క బలంగా నాటుకుంది. ఎలాగైనా డబ్బు సంపాదించాలని. కాని ఎలా సంపాదించాలో తెలియడంలేదు. ఆమెకు గంగులు మనస్తత్వం అర్థంకావడంలేదు. అతని కళ్ళల్లో ఏదో తియ్యని కాంతి కనిపిస్తూ వుంటుంది. నా మీద అతను ఏదో ఆశ పెట్టుకున్నవాడిలా కనిపిస్తున్నాడు. అతను నన్ను ప్రేమిస్తు

**Bharath Textiles**

Manufactures of :

ART SILK CARPETS, COTTON CARPETS & FAST COLOUR BEDSHEETS,

P. B. No. 19, Behihd Royal Theatre,

BHAVANI - 638 301,

మా ఫ్యాక్టరీలో తయారైన జంకాళాలు మరియు బెడ్‌షీట్లు చాలా ప్రసిద్ధమైనది

వాడిన ప్రతివారూ పదే పదే ఆర్డరిస్తున్నారు.

మా ప్రతినిధిగా వుండేవాళ్ళు మంచి లాభము పొందుతున్నారు.

ఏజెంట్లు లేని ఊళ్ళలో ఏజెంట్లు కావలెను.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

న్నాడా! ఒక్కసారిగా వసంత గుండెల్లో అలజడి...నర నరాన ఏదో అనుభూతి...అంతలోనే మరో ఆలోచన... 'డబ్బు' సంపాదించాలి. తన ఆశకు ఎవరూ అడ్డురావద్దు. అందుకే గంగులుమీద ఎలాంటి అభిమానం పెంచుకోలేదు. అన్నం పెడుతున్నాడనే కృతజ్ఞత తప్ప!

తను డబ్బు సంపాదించాలంటే గంగులుతో ఏం పని లేదు. ఈ ప్రపంచంలో డబ్బు తప్ప దేనితో పనిలేదు. ఆ డబ్బు ఎలా సంపాదించినా డబ్బే! దొంగతనం చేసి సంపాదించినా డబ్బే! కూలిపని చేసి సంపాదించినా డబ్బే! ఈ ప్రపంచంలో డబ్బు వున్నవారే గొప్పవారు.

ఒక ఆడదానికి ఇలాంటి ఆశ కలగడం వింత కదూ! ఈ ఆశ ఏ కథకు దారితీస్తుందో!

ఆలోచనలన్నీ విరమించుకొని బయటకు నడిచింది వసంత!

'సీత గీత దాటె' రామాయణం సృష్టించింది!

అలా కొంతదూరం నడిచింది. ఒక ఇంటిముందునుండి ఓ ఆడమనిషి పిలిచింది. ఎందుకు పిలుస్తుంది! ఆలోచిస్తూనే ఆ ఇంటిముందుకు చేరుకుంది వసంత.

చూడమ్మా! మా ఇంట్లో కొన్ని పాతబట్టలున్నాయి ఉతికిపెట్టగలవా! ఉతికిపెడితే రెండు రూపాలు యిస్తాను అంది ఆ ఆడమనిషి.

వసంత కళ్ళముందు రెండు రూపాయలనోటు కదలాడింది. ఒక్కసారి రెండు రూపాయలు వస్తున్నాయని ఆనందంతో ఉతకడానికి ఒప్పుకుంది.

'ఈ రెండు రూపాయలే ఆమె సమాదికి పునాదికి తొలి కర్రు!'

సాయంత్రం కాగానే గంగులు ఇల్లు చేరుకున్నాడు. ఇంట్లోకి వచ్చేసరికి వసంత కనిపించలేదు. అతని గుండెల్లో అలజడి ఆరంభమయింది. భయంతో హృదయం గిలగిల లాడుతోంది. ఎటువెళ్ళిపోయింది వసంత! ఇంట్లోనుంచి ఎటూ వెళ్ళని వసంత ఎటు వెళ్ళింది. ఇల్లు విడిచి వెళ్ళిపోయిందా! ఆ ఆలోచన రాగానే ఒల్లంతా చమటలు పట్టేసింది గంగులుకు.

ఇంతవరకు గుడ్డిగా ప్రేమించిన మనస్సు శూన్యంలోకి చూస్తూంది.

ఎడారిలో నీటిచుక్క పడితే దాన్ని వెతుకుతున్న బాటసారిలా వున్నాడు గంగులు.

వసంత నన్ను ఒంటరివాడ్ని చేసి వెళ్ళిపోయిందా! ఇక నా బ్రతుకు ఒంటరిగానే బ్రతకాలా! నా ఆశలన్నీ మోడు బారి పోవలసిందేనా!

జీవిత నౌకలో ఒంటరిగావున్న తనకు జంట దొరికిందని ఆశ పెంచుకున్నాడు. కలలుకన్నాడు. తన ఆశలు, కలలు కేవలం కల్పితాలేనా? మూగగా రోధించ సాగాడు.

అంతలోనే సందడి! అందెల సవ్వడి అతడు ప్రేమతో కొన్న కాలి మువ్వల అలజడి! అవును అవే! వసంత నన్ను వదలిపోలేదు.

[సశేషం]

Regd. No.
6233




Phone :
21852

* కలర్ బనియన్లు, * డోరియా, * జెట్టీలు